# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




తొర్రూరులో కాంగ్రెస్

## ఇంటింటి ప్రచారం

2

సంపుటి : 01 | సంచిక : 132 | వరంగల్ | గురువారం, 05 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02

# బీఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు

- మిర్యాలగూడ సభలో ముఖ్యమంత్రి ప్రజలకు వరాలు
- మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురులేదు



**పాలకుర్తి వాణి, నల్గొండ :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళా శక్తి ఎదుట ఎవరూ నిలువలేరన్నారు. అన్ని వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఒక్క కొత్త రేషన్ కార్డయినా ఇచ్చారా? అంటూ గత ప్రభుత్వాన్ని రేవంత్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. 3.15 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అధికారంలోకి వచ్చిన తర్వాతే వరికి రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. రైతులకు రూ.21వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ వివరించారు.

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆడబిడ్డలంతా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు సైతం రావన్నారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చూసి ఓటు వేయాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో పేదలు, గిరిజనుల సంక్షేమం కోసం ఎంతో చేశామని చెప్పుకొచ్చారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదలను పట్టించుకోలేదంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎండగట్టారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున.. రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని సీఎం వివరించారు.

డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు

# ఉత్కృష్ట పతాకం



**పాలకుర్తి వాణి, హనుమకొండ** : పోలీస్ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ఉత్కృష్ట పతకాన్ని ప్రకటించింది. బుధవారం సీపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ఈ పతకాన్ని అందజేశారు. పోలీస్ కమిషనర్ డీసీపీకి అభినందనలు తెలియజేయడంతో పాటు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు శాఖా పరమైన గుర్తింపుతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కూడా లభిస్తుందని తెలియజేశారు. 2010 డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరిన రాజమండ్రి నాయక్ నెల్లూరు జిల్లాతో, వరంగల్ సిసిఎస్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డి.ఎస్పీగా పని చేసి 2017 అదనపు ఎస్పీగా భూపాలపల్లి, ఇంటెలిజెన్స్ పనిచేసి, 2021లో ఎస్పీ పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసారు ప్రస్తుతం వెస్ట్ జోన్ డీసీపీ ఎంతో సమర్థవంతంగా పనిచేయడంమే కాకుండా తను పని చేసిన సమయంలో ఎన్నో కీలక కేసులను పరిష్కరించడం డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కీలకంగా నిలిచారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# తొర్రూరులో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

- **అమ్మా మరచిపోకు.. హస్తం గుర్తుకు ఓటేయాలి : ఝాన్సీరెడ్డి**
- **ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని బిజీ బిజీ**



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం ప్రారంభించి, స్థానిక ప్రజలను కలుసుకున్నారు.

**నీకు అండగా నేనుంటా : ఎమ్మెల్యే**

చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించి, మున్సిపాలిటీ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్రను ప్రజలకు తెలియజేశారు. వారి వెంట తొర్రురు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారుడుకి 30 రోజులు జైలు శిక్ష

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని ఈరోజు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, సదరు వ్యక్తిని 30 రోజులుడ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

## జనగామలో ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ దంపతుల ఇంటింటా ప్రచారం

**పాలకుర్తి వాణి, జనగామ:** డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు జనగామ జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య లీడర్లు వారి వెంట పాల్గొని అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





## కార్పొరేట్ల సేవలో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- **ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి**
- **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కార్మికుల శ్రమతో కార్పొరేట్లకు కోట్లు సంపాదించి పెట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు పాలకుర్తి, దేవరుల, కొడకండ్ల మండలాల సార్వత్రిక సమ్మె సన్నాక సమావేశం శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా మాధవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. కార్మిక వ్యతిరే ఫిబ్రవరి 12న జరిగే జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బసవ రామచంద్రం,కోశాధికారి బత్తిని వెంకన్న,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు పి భిక్షం, జిల్లా గౌరవ అధ్యక్షురాలు రామ తార*మండల కార్యదర్శి శ్రావణి,శోభ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొడకండ్ల మండల అధ్యక్షులు నూనెముంతల యాకన్న,అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు అంబటి సోమయ్య, ఏనుగతల వెంకన్న,జి కుమార్,ఎల్లయ్య,సుశీల యాకమ్మ ఎల్లమ్మ ఐలయ్య లతోపాటు మూడు మండలాల కార్మికులు పాల్గొన్నారు.



## అసమానతలకు తావులేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

**తహసీల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, తరిగొప్పల :** అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్నినిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం ప్రధాన లక్ష్యమని తహసిల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతకి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మందడపు రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341